
2 లో

ఆర్మీ జవానుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 03 బుధవారం సంపుటి : 28 సంచిక : 159

# వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్ అన్సారియా

## - నిర్వాసితుల సమస్యలు వివరించిన ఎమ్మెల్యే కందుల





అగ్ని న్యూస్,మార్కాపురం

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణాలను, ముంపు గ్రామాలను జిల్లా కలెక్టర్ అన్సారియా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె గుండంచర్ల గ్యాప్ ను పరిశీలించారు. నల్లమల సాగర్ కు టన్నెల్స్ వచ్చే విధానం గురించి నీటిపారుదల శాఖ అధికారులు, కలెక్టర్ కు వివరించారు. అనంతరం నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీలను సందర్శించారు. కాలనీల్లో మౌలిక సదుపాయాలు ఎంతమేర పూర్తి చేశారు అని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం లో అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కలెక్టర్ అన్సారియా తో సమావేశం అయ్యారు. నిర్వాసితుల సమస్యలను చర్చించారు. ముంపు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాహుల్ మీనా కూడా పాల్గొన్నారు.

## యువతి మిస్సింగ్ కేసును ఛేదించిన బెజవాడ పోలీసులు

### - దాదాపు 9 నెలల తరువాత లభ్యమైన యువతి ఆచూకీ..



అగ్ని న్యూస్,అమరావతి: తమ కుమార్తె కనిపించడం లేదని ఇటీవల భీమవరం కు చెందిన శివ కుమారి డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కి ఫిర్యాదు చేశారు. యువతి మిస్సింగ్ కేసు వ్యవహారంలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ స్వయంగా ఫోన్ చేసి సీఐ తో మాట్లాడారు. విజయవాడ రామవరప్పాడు కు చెందిన యువకుడితో జమ్మూలో ఉన్నట్లు గుర్తించి ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2 లో

## చిన్నారులను ఆశీర్వదించిన వైసీపీ ఇంచార్జి అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని కొండేపల్లి రోడ్డులోని వెంకటేశ్వర ఫంక్షన్ హాలు నందు జరిగిన డ్రైవర్ షేక్.మున్వర్ (మున్నా) కుమార్తె, కుమారుని అఖిఖా (పుట్టువెంట్రుకల) మహోత్సవ వేడుకల్లో మార్కాపురం వైసీపీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు షేక్.ఆఫ్రిన్ మెహతా,షేక్.అబ్దుల్ కలాం లను అన్నా రాంబాబు ఆశీర్వదించి దీవెనలు అందించారు.

## ఆర్మీ జవాన్ కి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే కుందూరు



అగ్ని న్యూస్,రాచర్ల: మండలం కాలువ పల్లె గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ సైనిక విన్యాసాల్లో భాగంగా తూర్పు లద్దాఖ్ లోని ఎల్.ఎ.సి సమీపంలోని నదిని దాటుతున్న యుద్ధ ట్యాంక్ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఘటనలో ప్రమాదవశాత్తు మరణించిన జె.సి.ఓ ముత్తుముల రామకృష్ణ రెడ్డి (47) భౌతికకాయాన్ని సందర్శించి గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి నివాళులర్పించారు.

## ఆర్మీ జవానుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,రాచర్ల: మండలంలోని కాల్వపల్లె గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ సైనిక విన్యాసాల్లో భాగంగా తూర్పు లద్దాఖ్ లోని ఎల్.ఎ.సి సమీపంలో నదిని దాటుతున్న సమయంలో యుద్ధట్యాంక్ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఘటనలో ప్రమాదవశాత్తు మరణించిన జె.సి.ఓ ముత్తుముల రామకృష్ణ రెడ్డి (47) మృతి పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తనప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు,మాజీ సైనికులు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు

## యువతి మిస్సింగ్ కేసును ఛేదించిన బెజవాడ పోలీసులు

మొదటి పేజి తరువాయి

జమ్మూ నుంచి ఇద్దరినీ స్పెషల్ టీం విజయవాడ తీసుకువచ్చారు.పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నగర పోలీసు కమిషనర్ యువతి మిస్సింగ్ కేసుపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు.

## కుక్కల దాడిలో దుప్పి కి గాయాలు

### అడవి నుంచి గ్రామంలోకి...గ్రామస్తుల రక్షణలో దుప్పి





అగ్ని న్యూస్, కొనకనమిట్ల: మండలంలోని సిద్దవరం గ్రామంలో కి అడవి నుంచి అడవి దుప్పి వచ్చింది.కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన దుప్పి ని గ్రామస్తులు కుక్కల నుంచి రక్షణ కల్పించి దానిని సురక్షితంగా ఉంచారు. విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు.గాయాలతో ఇబ్బంది పడుతున్న దుప్పి కి తక్షణ వైద్య సహాయం అవసరమని గ్రామస్తులు తెలియజేశారు.అటవీశాఖ అధికారులు స్పందించి తక్షణమే దానికి వైద్య సహాయం అందించి అడవిలో వదిలి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## గుంటూరు హాస్పిటల్ కు వెళ్లి పెన్షన్ అందజేత

అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామానికి చెందిన పెన్షన్ దారునికి వెన్నా వెంకట నారాయణ రెడ్డి ఆరోగ్యం బాలేక గుంటూరు ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ లో ఉన్నందున పెన్షన్ అమౌంట్ ని అందచేయటానికి చెన్నారెడ్డి పల్లి టిడిపి నాయకులు కుందురు. పెద్ద సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో చెన్నారెడ్డి పల్లె సచివాలయ ఉద్యోగిని ఏ యన్ యమ్ నాగశ్రవంతి మంగళవారం లబ్ధిదారునికి ఎన్ టి ఆర్ పెన్షన్ ని అందచేశారు.

## స్టూడెంట్స్ కిట్లు పంపిణీ చేసిన కౌన్సిలర్ కొండయ్య యాదవ్





అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న స్టూడెంట్స్ కిట్లను 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ పంపిణీ చేశారు. మంగళవారం జవహర్ నగర్ కాలనీలోని వెంకటేశ్వర మునిసిపల్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వం అందించిన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు తెరిచిన వెంటనే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాలని అందుబాటులో తెచ్చిందని తెలిపారు. పాఠశాలలో సమస్యలను తెలుసుకొని, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు రాజగోపాల్, వెంకటేశ్వర్లు , శ్రీనివాసులు,విజయ భారతి, సత్య లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## సీజ్ చేసిన భవనం కూల్చివేత కు యత్నం

### - అడ్డుకున్న అధికారులు

అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని కాశిరెడ్డి కుంట లో ఒక భవనాన్ని హడావుడిగా కూల్చి వేసేందుకు సిద్ధమయ్యారు. ఏవన్ కాంట్రాక్టర్ శివ కాశిరెడ్డి, అక్రమ నిర్మాణాలు జరిపారని పై అధికారులకు స్థానికుల ఫిర్యాదు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు స్పందించిన నగర పంచాయతీ అధికారులు సోమవారం సాయంత్రం బిల్డింగ్ కి సీల్ చేసారు.కాశీ రెడ్డి కుంట భూమి మొత్తం విస్తీర్ణం 7 ఎకరాల 66 సెంట్లు గాను ఇది మొత్తం అక్రమణకు గురికాగా, ప్రస్తుతం 40 సెంట్లు భూమి బిల్డింగ్ ను నగర పంచాయితీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.కాగా సోమవారం రాత్రి శివ కాశీ రెడ్డి తాలూకు మనుషులు జేసీపీ తో సీజ్ చేసిన బిల్డింగ్ ను కూల్చుడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలుసుకున్న నగర పంచాయితీ అధికారులు వెంటనే అక్కడికి చేరుకున్నారు.జేసీబీ తో కూలుస్తున్న వారిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేశారు. సంఘటనపై పోలీసులు విచారిస్తున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పెన్షన్ పంపిణీ 99 శాతం పూర్తి



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలో ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం ఇప్పటివరకు 99 శాతం పూర్తయిందని యం పి డి ఓ తోట చందన తెలిపారు. పంపిణీ కార్యక్రమాన్ని ఎప్పటికపుడు పర్యవేక్షిస్తున్నామని, మొత్తం 7116 వంది లబ్ధిదారుల లో 7043 పెన్షన్లు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. బాగా పనిచేసిన సచివాలయ ఉద్యోగులందరికీ ఎంపీడీవో చందన అభినందనలు తెలిపారు.తిప్పాయపాలెంలో పింఛను పంపిణీ తీరును పరిశీలించారు. 100శాతం సాయంత్రానికి పూర్తి చేయమని ఆమె సూచించారు.

# విశేష పూజలు అందుకున్న శనగల బసవన్న

## - విశేష అలంకరణ లో సుబ్రహ్మణ్య స్వామి





అగ్ని న్యూస్, శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రంలో మంగళవారం లోక కళ్యాణార్థం విశేష పూజలు జరిగాయి. ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్యస్వామి( కుమార స్వామి) కి, శనగల బసవన్న నందీశ్వరుడికి, క్షేత్రపాలకుడు బయలు వీరభద్ర స్వామికి ఆలయ అర్చకులు పంచామృతాభిషేకాలు చేసి పుష్పార్చనలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామి వారి అలంకరణలు తిలకించారు.

# గుంటూరు, ఒంగోలు ఆసుపత్రులలోని రోగులకు యన్ టి ఆర్ భరోసా అందజేత



అగ్ని న్యూస్, తర్లుపాడు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం సామాజిక పెన్షన్లను పెంచి జులై ఒకటో తేదీ ననే సంపూర్ణంగా పంపిణీచేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషాన్ని, ఆనందాన్ని వెలిబుచ్చారు.కానీ తర్లుపాడుమండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెన్నా వెంకట నారాయణరెడ్డి అనారోగ్య రీత్యా గుంటూరు ఎన్ఆర్ఐ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆయనకు సచివాలయ సిబ్బంది ఏఎన్ఎం, ఎం నాగ స్రవంతి , టిడిపి నాయకుడుకుందురు పెద్ద సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.అలాగే తర్లుపాడు మండలంలోని గానుగపెంట గ్రామానికి చెందిన దూదేకుల నూరు ఖాసిం అనారోగ్య రీత్యా ఒంగోలులోని రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన వద్దకు కూడా గ్రామసెక్రెటరీ జి శివ వెళ్లి ఎన్టీఆర్ భరోసాపెన్షన్ అందజేయడం జరిగింది.ఈ విధంగా అధికారులు సమర్థవంతంగా పనిచేయడానికి దోహద పడిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రతి సామాజిక పింఛన్ దారుడుకృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

# కలెక్టర్ అన్సారియా కు సమస్యలు వివరించిన ముంపు గ్రామాల ప్రజలు



అగ్ని న్యూస్,పెద్దారవీడు : పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయాను మంగళవారం పెద్దారవీడు మండలం గుండంచర్ల గ్రామం సర్పంచ్ ఇండ్లా రామక్రిష్ణారెడ్డి కలిశారు. గుండంచర్లనిర్వాసితులకు సమస్యలు వున్నాయని మంగళవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా కలసి వారి దృష్టికి తీసుకొచ్చారు గుండంచర్ల గ్రామానికి ఇంటి స్థలాలకు కావాల్సిన 15 ఎకరాల భూమిని, దేవరాజుగట్టు ఇలాకాలో గ్రామానికి మౌలిక సదుపాయాలు, 18 నిండిన కట్ ఆఫ్ తేదీని యువతి, యువకులు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావాస నిర్మాణం పనులను తొందరగా చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ అర్జీ రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండంచర్ల గ్రామం సర్పంచ్ ఇండ్లా రామక్రిష్ణరెడ్డి, ఇండ్లా తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ గంగుల యల్లయ్య గ్రామ నిర్వాసితులు కలవగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## కరాటే లో గోల్డ్ మెడల్, బ్లాక్ బెల్ట్ సాధించిన హేమలత



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణానికి చెందిన సాయి చైతన్య డిగ్రీ కాలేజి నందు బిఎస్సి రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని హేమలత కరాటేలో 29 వ ఆల్ ఇండియా లెవెల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ కర్నాటక రాష్ట్రంలో జరిగిన నేషనల్ కరాటే చాంపియన్షిప్ 19 సంవత్సరాల విభాగంలో ఫైట్ స్పారింగ్ లో గోల్డ్ మెడల్, తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నందు బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో పాస్ అయి బ్లాక్ బెల్ట్ సాధించిన హేమలత కు సర్టిఫికెట్ అందజేసి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఘనంగా సత్కరించారు.అనంతరం గిద్దలూరు విక్టరీ షోటోకాన్ కరాటే కోచ్ మాస్టర్ భూతరాజు శ్రీనివాసులును కూడా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై జిల్లా కలెక్టర్ ను కలిసిన బిజెపి నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం: పశ్చిమ ప్రాంతంలోని పలు ప్రాంతాలలో పర్యటించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలను వివరిస్తూ భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గం లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నందున గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతంలో మంచినీటి సమస్య తీరే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మార్కాపురం పట్టణంలో జూనియర్ ఇంటర్ కాలేజ్ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలని, గత 15 సంవత్సరాలుగా ఇందిరమ్మ కాలనీలను ఎట్టిగా వదిలేసారని, వెంటనే ఇందిరమ్మ కాలనీలలో మౌలిక వస్తువులను ఏర్పాటు చేసి ఆ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని కోరారు. రాజకీయాలు మారుతున్నాయి, ప్రభుత్వాలు మారుతున్నాయి జిల్లాలో కలెక్టర్లు మారుతున్న ఇందిరమ్మ కాలనీ మౌలిక సదుపాయాలు మాత్రం యధా రాజా తథా ప్రజా అనే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇందిరమ్మ కాలనీలో మౌలిక వస్తువులు కల్పించాలని కోరారు. అలాగే గత కొన్ని రోజులుగా ఇసుక లేక ఇల్లు నిర్మించుకునే యజమానులు అనేక ఇక్కట్లు పడుతున్నారని, త్వరితగతిన ఇసుకను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు దేవిశెట్టి చంద్రశేఖర్, జీవీ రెడ్డి, బొంతల కృష్ణ , వాసవి తదితరులు పాల్గొన్నారు..

## రాజధాని నిర్మాణానికి దివ్యాంగుడి పింఛన్ విరాళం



అగ్ని న్యూస్,అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణానికి ముకేశ్ అనే పింఛన్ లబ్ధిదారుడు రూ.10 వేలు విరాళం ఇచ్చారు.సోమవారం పింఛన్ పంపిణీ నిమిత్తం పెనుమాక వెళ్లిన మంత్రి లోకేశ్ ముకేశ్ విరాళానికి సంబంధించిన చెక్ అందజేశారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన రాజధాని నిర్మాణానికి తనవంతు సాయంగా తన పింఛన్ ను విరాళంగా ఇస్తున్నానని ముకేశ్ తెలిపారు.ఈ మేరకు విరాళం గురించి ముకేశ్ మాట్లాడిన వీడియోను లోకేశ్ ట్విట్టర్లో పోస్ట్ చేశారు.

## భార్యని హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు

### - సమర్ధవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణానికి చెందిన బలభద్రుని రంగయ్య అనే వ్యక్తి కుమార్తె పార్వతి ని మార్కాపూర్ టౌన్, శివాజీ నగర్ కు చెందిన కొసనాల శరభయ్య కు ఇచ్చి 12 సం క్రితం వివాహం జరిపించాడు. పార్వతి ప్రైవేట్ స్కూల్లో టీచర్ గా పని చేస్తోంది. శరభయ్య మద్యానికి బానిసై తన భార్యపై అనుమానం పెంచుకున్నాడు.2019 జనవరి16 న సుమారు 3:30 గంటల సమయంలో పార్వతి నేలపై నిద్రిస్తుండగా తన భర్త గొడ్డలి వెనుక భాగంతో తలపై కొట్టడంతో ఆమె తలపై తీవ్ర రక్త గాయమై, రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందినది. ఈ ఘటనలో మార్కాపురం టౌన్ పోలీస్ స్టేషన్ క్రింద అప్పటి మార్కాపురం టౌన్ ఎస్సై వై.ఆంజనేయులు కేసు నమోదు చేయగా అప్పటి మార్కాపురం సీఐ వై.శ్రీధర్ రెడ్డి దర్యాప్తు చేపట్టి నిందితుడుని అరెస్టు చేసి రిమాండుకు పంపించి , కోర్టులో అభియోగపత్రం దాఖలు చేసారు. అనంతరం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.బాలు నాయక్ ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్ట్ లో సమయానుసారం హాజరు పరుస్తూ జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితుడుపై నేరనిరూపణ చేసినందున మంగళవారం మార్కాపూర్ 6వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి యమ్.శుభవాణి నిందితునికి జీవిత ఖైదు మరియు రూ.1,000/- జరిమానా విధించడం జరిగింది.సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్ధవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి మార్కాపురం సీఐ శ్రీధర్ రెడ్డి, అప్పటి మార్కాపురం టౌన్ ఎస్సై ఆంజినేయులు, కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్ ఐ.వి.శ్రీనివాసరావు, మార్కాపురం కోర్టు కానిస్టేబుల్ భాస్కరరావు లను ప్రకాశం జిల్లా ఎస్పీ అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# త్రాగు నీటి సమస్యను పరిష్కరించండి

## - కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే కందుల




అగ్ని న్యూస్,మార్కాపురం:
మార్కాపురం నియోజకవర్గం లో నెలకొన్న మంచి నీటి ఎద్దడి పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అన్సారియా ను, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కోరారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయాని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను , వెలుగొండ ప్రాజెక్ట్ గురించి చర్చించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ మార్కాపురం పట్టణ, పొదిలి పట్టణ, మండలాల్లోని గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని , పశువులకు మంచినీరు అందటం లేదని కలెక్టర్ కి తెలియజేశా అన్నారు.గత ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును మూలన పడేసింది అని ప్రాజెక్టులో భాగమైన డ్యాం లకు కొంత నీటితో నింపే అవకాశం ఉన్న గత ప్రభుత్వం దాన్ని సద్వినియోగం చేసుకోలేదని మొదటిగా డ్యాముల్లో కనీసం ఐదు టీఎంసీల నీటిని నింపాలని కలెక్టర్ కి విన్నవించామని, ముంపు నిర్వాసితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరానని దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారని అన్నారు.





V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)